ప్రభుత్వ భూముల సర్వే

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 6 : మండల కేంద్రం పెద్దశంకరంపేటలోని తిర్మలాపురం శివారులోని ప్రభుత్వ భూములను మంగళ వారం తూప్రాన్ డివిజన్ డీఐ శేఖర్‌వర్మ పరి శీలించారు. ఈ మేరకు స్థానిక అధికారులతో కలిసి ప్రభుత్వ భూములను సర్వే చేశారు. సర్వేనంబర్ 1లో సర్వే చేపట్టి ప్రభుత్వ భూములకు హద్దులను గుర్తించారు. 258 సర్వేనంబర్‌లోని భూములకు సర్వే చేసి, హద్దులను ఏర్పాటు చేస్తామన్నారు. సర్వే నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామ న్నారు. సర్వేలో ఆర్ఐ శరణప్ప, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బంగారమ్మ ఆలయంలో దీపామున్షీ ప్రత్యేక పూజలు

మనోహరాబాద్, ఫిబ్రవరి 6 : మండలం లోని కాళ్లకల్ గ్రామంలో బంగారమ్మ ఆల యంలో అమ్మవారికి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మాజీ ఎమ్మె ల్యేలు హన్మంతరావు, నర్సారెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో ర్యా లీగా తూప్రాన్ మీదుగా గజ్వేల్‌కు బయలు దేరారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం

రామాయంపేట, ఫిబ్రవరి 6 : ఆత్మహ త్యకు పాల్పడిన మృతుడి కుటుంబానికి మెదక్ ఎమ్మె ల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆర్థికసాయం పంపించారు. మంగళవారం రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రా మంలో సిద్ధిరాములు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు స్థానిక ఎంపీటీసీ మల్లన్నగారి నాగులుతో మాట్లా డి, రూ. 5 వేల ఆర్థికసాయం చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం మృతుడి భార్య సిద్ధవ్వకు కాంగ్రెస్ నాయ కులు, ఎంఎస్ఎస్‌వో సభ్యులు ఎమ్మెల్యే అందజేసిన ఆర్థికసాయాన్ని అందజేశారు.

వ్యక్తి ఆత్మహత్య

టేక్మాల్, ఫిబ్రవరి 6 : అప్పుల బాధ భరించలేక ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి అమృతి(45) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. సోమవారం పని నిమిత్తం నార్సింగ్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి, బైక్‌పై వెళ్లాడు. అర్ధరాత్రి అయినా ఇంటికి రాకపో వడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లి చూడగా చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృ తుడి భార్య లక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివ రించారు.

వృత్తిదారులకు 'విశ్వకర్మ' భరోసా

- కుల, చేతివృత్తి దారులకు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం
- వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలి
- వాయిదాలు చెల్లించే పద్ధతితో రుణాలు మంజూరు
- గతంలో రుణ వాయిదాలు చెల్లించనివారు అనర్హులు
- ఆధునిక పద్ధతులపై నైపుణ్య శిక్షణ, శిక్షణ కాలంలో ఉపకార వేతనం
- కలెక్టర్ రాజర్షి షా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

మెదక్, ఫిబ్రవరి 6 (నమస్తే తెలంగాణ) : ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రయోజనా లపై ప్రతి గ్రామంలో ప్రచారం చేయాల న్నారు. స్వయం సహాయక బృందాలు, పట్ట ణాభివృద్ధి సంస్థ రిసోర్స్‌పర్సన్లు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని ఆదేశించారు. మెదక్ జిల్లా చేతివృత్తుల వారి సంఖ్య గణనీ యంగా ఉందన్నారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అంసలి, కంసాలి, వంశ పారపర్యంగా కుల వృత్తులను కొనసాగిస్తున్నవారందరినీ విశ్వకర్మలుగా పిలుస్తున్నామని తెలిపారు. 18 రకాల కుల వృత్తుల కుటుంబాల్లో జీవితాల్లో వెలుగు నింపడమే ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ఉద్దేశమ న్నారు. చేతివృత్తులు చేసేవారు కాలానుగుణంగా నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని విని యోగించుకుని తమ ఉత్పత్తులను విశ్వ వ్యాప్తం చేయాలన్నారు. వడ్రంగి, కమ్మరి, కంసాలి, మోచీలు, తాళాలు ఇతర పరికరా లకు మరమ్మతులు చేసేవారు, బీటు కమ్మరి, ఆభరణాలు తయారీదారులు (అంసలి), కుండలు చేసే కుమ్మరి, బుట్టలు అల్లేవారు (మేదరి), ఉప్పరి కులస్తులు, పొరకలు, తట్టలు చేసేవారు (ఎరుకలి, బొమ్మలు చేసే వారు, చాకలి, మంగలి, పూవ్వులు అల్లేవా రు, దర్జీ, చేపల వలలు తయారుచేసేవారు మొత్తం 18 రకాల కులవృత్తులు ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకానికి అర్హులని వివరిం చారు. వృత్తిదారులకు పనిముట్లు కొనుగోలు చేయడానికి రూ.15వేలు ఇవ్వడంతోపాటు గుర్తింపు కార్డు, ధృవీకరణ పత్రం అందజేస్తా రని తెలిపారు. మొదటి విడతగా లక్ష రూపా యలను రుణంగా ఇస్తారని, వీటిని 18 వాయిదాల్లో చెల్లించాలని, రెండో విడత రూ.2లక్షలు ఇస్తారని, వీటిని 36 నెలల్లో చెల్లించాలని తెలిపారు. పీఎం స్వనిధి, ముద్ర, పీఎంఈజీపీ పథకాల్లో రుణాలు తీసుకుని వాయిదాలు చెల్లించనివారు ప్రధా నమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులన్నా రు. నైపుణ్యం పెంపుదల, డిజిటల్ ప్రోత్సా హకం, వ్యాపార అవకాశాల పెంపుదలకు ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందన్నారు. సాంప్రదాయ చేతివృత్తిదారులకు ఆధునిక పద్ధతులపై 5 నుంచి 7 రోజుల పాటు శిక్షణ ఇస్తారని, శిక్షణ తీసుకునే సమయంలో ప్రతి రోజూ రూ.500 ఉపకార వేతనం ఇస్తారని తెలిపారు. శిక్షణ తీసుకున్నవారికి నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ పత్రాలు అంద జేస్తామన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖా తా, రేషన్ కార్డుతో, డిజిటల్ సేవా కేం ద్రా ల్లో ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకో వాలని సూచించారు. అర్హులను ఎంఎస్ఎం ఈ, ఎంఎస్‌డీఈ బ్యాంకు, ఇతర అధికారు లతో కూడిన కమిటీ ఎంపిక చేస్తుందన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో శైలేశ్, జిల్లా పరి శ్రమలశాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డీఆర్డీవో శ్రీనివాస్, మెప్మా పీడీ ఇందిర, డీపీవో సాయి బాబా, లేబర్ అధికారి రవీందర్‌రెడ్డితోపాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కొల్చారంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కొల్చారం, ఫిబ్రవరి 6 : కొల్చారం, రంగంపేట గ్రామాల్లో ఇటీవల వివిధ కారణా లతో మృతి చెందిన కుటుంబాలను మంగళ వారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరామర్శించారు. కొల్చారంలో రోడ్డు ప్రమా ద మృతుల కుటుంబాలను పరామర్శించారు. కొల్చారం వార్డు సభ్యుడు మహ్మద్, స్థాని కుడు ఆరిఫ్ కుటుంబ సభ్యులను మదన్‌రెడ్డి పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. రంగంపేటలో మృతుడు గోపిగారి ఈశ్వర్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, సొసైటీ చైర్మన్ నాగూరి మనోహర్, ఉప సర్పంచ్ లింగోల్ల చెన్నయ్య, నాయకులు బండి రమేశ్, రవీందర్‌గౌడ్, దు ర్గేశ్‌గౌడ్, వడ్ల ప్రభాకర్, సాన దుర్గయ్య, చక్ర ధర్‌గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవనగారి శేఖర్ తదితరులు ఉన్నారు.

రహదారిపై ప్రమాదకరంగా గుంత..

పట్టించుకోని ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు

ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 : జిల్లా కేంద్రం మెదక్‌లోని రాందాస్ చౌరస్తా వద్ద జీకేఆర్ కాంప్లెక్స్ ఎదుట ఉన్న ప్రధాన రహ దారి మధ్యలో ఏర్పడిన గుంత ప్రమాదకరం గా మారింది. మిషన్ భగీరథకు సంబంధించి పైపులైన్ వాల్‌కు నిర్మించిన స్లాబ్ ధ్వంసం కావడంతో రోడ్డుపై గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులతోపాటు పాదచారులు సైతం ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు సమస్యలను ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికా రుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది. గుమ్మడిదల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి నర్సా పూర్, మెదక్ మీదుగా పిట్లంతోపాటు ఎల్క తుర్తి వరకు జాతీయ రహదారి కావడంతో ప్రతి రోజు వందలాది వాహనాలు వెళ్తుం టాయి. పోలీసులు మాత్రం ఇక్కడి గుంత ఉందని సూచికగా ట్రాఫిక్ బారిగేడ్ పెట్టారు. ఏడాది కాలంగా బారిగేడ్ పెట్టారు కానీ, గుంతను పూడ్చడానికి మరమ్మతులు చేపట్టం లేదు. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని అధికారులను పట్టణ ప్రజలతోపాటు వాహ నదారులు కోరుతున్నారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి

కొల్చారం, ఫిబ్రవరి 6 : ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి, కనీస వేతనం రూ.26వేలు ఇస్తూ ఇతర సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆశ వర్క ర్స్ యూని యన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు నర్సమ్మ కోరారు. 16న భారత్ బంద్ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళవారం కొల్చా రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పీహెచ్‌వో మేరీ గ్రేస్‌కు ఆశ వర్కర్లు సమ్మె నోటీసు ఇచ్చారు. ఆశ వర్కర్లకు పని భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, అర్హత ఉన్నవారిని రెండో ఏఎ న్ఎంగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, నాయకులు గీత, లక్ష్మి, సబిత, రాములమ్మ, చంద్రకళ, మాధవి, సుశీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చేగుంట, ఫిబ్రవరి 6 : ఈ నెల 16న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలుపునిచ్చారు. చేగుంట మం డల కేం ద్రంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం మధ్యాహ్నభోజన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మి కులకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలన్నారు. ఈ నెల 16న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయా లని కోరారు. సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షురాలు యాదమ్మ, పద్మ, లావణ్య, సుగుణ, నవనీత, విజయ పాల్గొన్నారు.

నిజాంపేట : భారత్ బంద్ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

నిజాంపేట, ఫిబ్రవరి 6 : కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న చేపట్టనున్న భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం పిలుపు నిచ్చారు. మంగళవారం నిజాంపేటలో భారత్‌బంద్ కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లా డుతూ... కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధుల తగ్గించి, కూలీలకు అన్యాయం చేస్తుందన్నా రు. ఆహార భద్రత కార్డుల పంపిణీలో నిర్ల క్ష్యం వహిస్తున్నారని ధ్వజమెత్తారు. కా ర్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్, వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్య క్షుడు రామస్వామి, నాయకులు ఉన్నారు.

పది, ఇంటర్ పరీక్షల్లో

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

తూప్రాన్, ఫిబ్రవరి 6 : పదో తరగతి, ఇంటర్మీడి యట్ వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు, లెక్చరర్లు కృషి చేయాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. మంగళవారం తూప్రాన్ పట్ట ణంలో జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, అల్లాపూర్ టోల్‌ప్లాజా వద్ద ఉన్న బాలుర రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలలను జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, జిల్లా విద్యాధికారి రాధాకిషన్‌తో కలిసి కలెక్టర్ రాజర్షిషా సందర్శించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రిపరేషన్ విధానాలపై పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని, అధ్యాప కులు ఇచ్చే సూచనలను అనుసరించాలని సూచిం చారు. విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించా లని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులకు అంది స్తున్న అల్పాహారాన్ని పరిశీలించి, రుచి చూశారు. కాగా, ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ గురుకుల పాఠశాలను పరిశీలించి, పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. కలెక్టర్ వెంట తూప్రాన్ ఆర్డీవో చంద్రారెడ్డి, తహసీల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, ఆర్ఐ నాగరాజు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఉన్నారు.

ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలి

నిజాంపేట, ఫిబ్రవరి 6 : ప్రకృతికి హాని చేసే ప్లాస్టిక్ సంబంధిత వస్తువుల వినియో గాన్ని ప్రజలు తగ్గించాలని ప్రత్యేకాధికారి రాజేందర్ సూచించారు. నందిగామ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం శానిటేషన్ డ్రైవ్‌పై పంచాయతీ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రత్యేకాధికారి రాజేందర్ మాట్లా డుతూ.. నేటి నుంచి 14 వరకు స్పెషల్ శాని టేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా మురుగునీటి కాలువల శుభ్రత, తడి పొడి చెత్త సేకరణ, శిథిలావస్థకు చేరిన ఇండ్ల తొలిగింపు తదితర కార్యక్రమాలు చేప డుతామని తెలిపారు. సమావేశంలో పంచా యతీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, అంగన్ వాడీ,ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రాజేందర్

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 6 : ఇంట ర్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఐదో రోజు మంగళ వారం జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగా యని ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయ ణ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు విడుతల్లో జరిగిన ప్రాక్టికల్స్ పరీక్షలకు 617 మంది విద్యార్థులకు 571 మంది హాజరు కాగా, 46 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జనరల్ విభాగంలో 451 మందికి 428 మం ది హాజరుకాగా, 23 మంది గైర్హాజర య్యా రు. ఒకేషన్ విభాగంలో 166 మందికి 143 మంది హాజరు కాగా, 23 మంది గైర్హా జరైనట్లు తెలిపారు. చిన్న శంకరంపేట మండల కేంద్రం లోని పరీక్ష కేంద్రాలను ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు.

మున్సిపల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

నర్సాపూర్‌లో మున్సిపల్ భవనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

నర్సాపూర్, ఫిబ్రవరి 6 : నర్సాపూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ భవన నిర్మాణ పను లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ ఆదేశించారు. మంగళవారం నర్సాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలిం చారు. మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, పీఆర్ ఏఈ స్వామిదాస్, కౌన్సిలర్ రాంచం దర్, బీఆర్ఎస్ నాయకులు నగేశ్, ఆంజనే యులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ పనులపై సమీక్ష

మున్సిపల్ కార్యాలయంలో నర్సాపూర్ పట్టణంలో చేపట్టిన, చేపట్టాల్సిన పనులపై మంగళవారం మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధ్యక్షతన వార్డు అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఇంటి పన్ను వసూ ళ్లలో పురోగతి, వీధి దీపాల నిర్వహణ, పారి శుధ్య పనులు, మంచినీటి నిర్వహణపై సమా వేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మున్సి పల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాల న్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జె ట్ రూపకల్పనపై అకౌంటెంట్ వెంకటరావుకు పలు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్, అసి స్టెంట్ ఇంజినీర్ స్వామిదాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన కర్నాల్‌పల్లి ఎల్లమ్మ జాతర

చేగుంట, ఫిబ్రవరి 6 : చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో రేణుకాఎల్లమ్మ జాతర మంగళవారం ప్రారంభమైంది. గౌడ సంఘం నాయకులు గ్రామ దేవత లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెల 10వ తేదీ వరకు జాతర జరుగనున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు.

ప్రారంభమైన ఎల్లమ్మ ఉత్సవాలు

రామాయంపేట, ఫిబ్రవరి 6 : రామా యంపేట పట్టణంలోని రేణుకాఎల్లమ్మ ఆలయంలో వార్షికోత్సవాలు ప్రారంభ మయ్యాయి. మంగళవారం ఆలయ కమి టీ సభ్యులు ఆలయంలో చండీ హోమం చేశారు. నాలుగు రోజుల పాటు జరిగే ఉ త్సవాల్లో ప్రజలు పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

చేగుంట : కర్నాల్‌పల్లిలో గ్రామ దేవతలకు పూజ చేయడానికి వెళ్తున్న గౌడ సంఘం నాయకులు

రాంగ్‌రూట్లో వాహనాలు నడపొద్దు

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 6 : 161వ జాతీయ రహదారిపై రాంగ్‌రూట్లో వాహ నాలను నడపవద్దని అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి సూచించారు. మంగళవారం పెద్దశంకరంపేటలో రోడ్డు నిబంధనలపై ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిం చాలని సూచించారు. ఆటోడ్రైవర్లు ఆటో ల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దన్నారు. మద్యం సేవించి వా హనాలను నడిపే కేసులు నమోదు చేస్తా మని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచిం చారు. వేగం కన్నా గమ్యం ముఖ్యమని గుర్తించి, సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. సీఐ వెంట ఎస్సై బాలరా జు, ఏఎస్సై సునీత, సిబ్బంది ఉన్నారు.

గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి

చేగుంట, ఫిబ్రవరి 6 : గ్రామాల్లో నెల కొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరి ష్కరించాలని ప్రత్యేకాధికారులు, పంచా యతీ కార్యదర్శులకు ఎంపీవో నరేశ్ సూ చించారు. నార్సింగి మండలకేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రత్యేకాధికా రులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఎంపీవో నరేశ్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామా ల అభివృద్ధిపై చర్చించారు. ప్రజా సమ స్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రత్యే కాధికారులకు సూచించారు. సమావేశం లో ఏవో యాదగిరి పాల్గొన్నారు.

నిందితులపై చర్యలు తీసుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ/ రామాయంపేట, ఫిబ్రవరి 6 : భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల సంక్షేమ వసతిగృహంలో భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంగళ వారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌర స్తాలో, రామాయంపేట పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు రాస్తారోకో చేప ట్టారు. మెదక్ పట్టణంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్‌కిరణ్ మాట్లా డుతూ ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థినుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నా రు. రాస్తారోకోలో ఏబీవీపీ నాయకులు సత్య, కార్తికేయ పాల్గొన్నారు. రామాయంపే టలో జరిగిన ఆం దోళనలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లా డుతూ.. భువనగిరి జిల్లా కేంద్రంలో విద్యా ర్థినుల ఆత్మహత్యలు వసతిగృహం ప్రిన్సి పాల్, వార్డెన్ నిర్లక్ష్యంతోనే జరిగాయన్నారు. విద్యార్థినుల కుటుంబాలను ప్రభుత్వం ఆదు కోవాలని కోరారు.

మెదక్‌లో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరిస్తున్న ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు

పాపన్నపేట, ఫిబ్రవరి 6 : వరదలు, భూ కంపాలు, రోడ్డు, నీటి ప్రమాదాలను ధైర్యం గా ఎదుర్కోవాలని, విపత్కర పరిస్థితుల్లో సైతం ప్రాణాలను కాపాడుకోవాలని ఎన్‌డీఆ ర్ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్‌యాదవ్ సూచించారు. 'విపత్కర పరిస్థితులు – ఎలా ఎదుర్కోవాలి' అనే అంశంపై ఊరూరా అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాపన్నపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. జాతీయ విప త్తుల ప్రతిస్పందన దళం సభ్యులు ప్రజలకు విపత్కర పరిస్థితులను వివరిస్తూ వాటిని నుంచి ప్రాణాలను రక్షించుకోవడంపై అవ గాహన కల్పించారు. సీఆర్‌పీ, ప్రాథమిక చికి త్సపై విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివ రించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ మాడిలెట్టి, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఎస్సై నరేశ్, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏవో నాగకృష్ణ, అధ్యాపకులు అశోక్, శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డీఆర్ఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్‌యాదవ్

ప్రతి సబ్జెక్టుపై పట్టు సాధించాలి

ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు

రామాయంపేట, ఫిబ్రవరి 6 : విద్యా ర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ప్రతి సబ్జె క్టుపై పట్టు సాధించి, వందకు వంద మా ర్కులు తెచ్చుకోవాలని జిల్లా విద్యాశాఖ ప్రత్యేకాధికారి ఆర్. శ్రీనివాస్‌రావు సూచిం చారు. రామాయంపేటలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలను మంగళవారం సందర్శిం చి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి విద్యా ర్థికి సబ్జెక్టుపై అవగాహన ఉంటే పరీక్ష రాయడం సులువన్నారు. అనంతరం పలు విద్యాసంస్థలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. ఆయన వెంట ప్రభుత్వ జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, లెక్చ రర్లు ఉన్నారు.

మూడు దుకాణాల్లో చోరీ

తూప్రాన్, ఫిబ్రవరి 6 : తూప్రాన్ పట్ట ణంలో మంగళవారం తెల్లవారుజామున మూడు దుకాణాల్లో చోరీ జరిగింది. పోలీ సులు, దుకాణ యజమానులు తెలిపిన వివ రాలు.. తూప్రాన్ పట్టణానికి చెందిన మంద నర్సింహులు మోర్ సూపర్ మార్కెట్ పక్కన మణికంఠ ట్రేడర్స్ పేరుతో స్టీల్, సిమెంట్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి షెటర్ తాళం పగలగొట్టబడి ఉంది. లోపలికి వెళ్లి చూడగా కౌంటర్‌లో ఉండాల్సిన రూ. 12వేల నగదు, పది వెండి నాణేలను చోరీ చేశారు. పక్కనే ఉన్న నటరాజ్ ట్రేడర్స్‌తో పాటు ఎదురుగా ఉన్న భాగ్యలక్ష్మి ఎంటర్‌ప్రై జెస్ సిమెంట్ దుకాణాల షెటర్లు తొలిగించి, కౌంటర్ డ్రాలో ఉన్న నగదును చోరీ చేశారు. దుకాణ యజమానుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

చిరుత సంచారం.. ఆందోళనలో జనం

- చేగుంట మండలం రాంపూర్‌లో చిరుత దాడిలో నాలుగు లేగ దూడలు మృతి
- అప్రమత్తంగా ఉండాలన్న ఫారెస్టు అధికారులు

చేగుంట, ఫిబ్రవరి 6 : గ్రామాల్లో చిరుత సంచరిస్తూ పంటపొలాల వద్ద ఉన్న పశువులపై దాడి చేసి చంపుతుం డడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వారం, పది రోజు ల క్రితం చేగుంట, నార్సింగి, రామా యంపేట మండలాల్లోని అటవీ